జగనన్న పాలనలో పేదలకు స్వేచ్ఛా వాయువులు

- వేమూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు
- కొల్లూరులో అభిమానుల కోలాహలం మధ్య సాగిన ఎన్నికల ప్రచారం



ఈపూరు రోడ్డులో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న వరికూటి



కొల్లూరు లాక్‌సెంటర్‌లో నిప్పుల కొలిమిలో కాలుతున్న కత్తిని పదును చేస్తున్న అశోక్‌బాబు

కొల్లూరు : పేదరికంలో మగ్గిపోతున్న అణగారిన వర్గాలకు సీఎం జగనన్న పాలనలోనే స్వేచ్ఛా వాయువులు లభించాయని వేమూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మంగళవారం కొల్లూరులో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలిచి ఓటు వేయడం ద్వారా తిరిగి అధికారంలోకి తీసుకురావాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించినా నేటికీ పేద వర్గాలకు స్వేచ్ఛ అనేది రాలేదని నేడు ఆ స్వేచ్ఛ అనేది సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాకారమైందన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి స్వేచ్ఛను ఇచ్చారని వ్యాఖ్యానించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబం దగ్గరకు వలంటీర్లు వెళ్లి ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు వచ్చేలా చేయడం, ఇతర సంక్షేమ పథకాలు అందజేయడంతో ప్రతి కుటుంబం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంతోషకరమైన జీవనాన్ని గడుపుతున్నారని అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన పుణ్యమా అని తాము ప్రజల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించకుండానే వారంతట వారే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తామని ఘంటాపథంగా చెబుతున్నారని అన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అందించిన నిస్వార్థమైన సంక్షేమ పాలన ద్వారా లబ్ధి పొందిన ప్రజల ఆశీస్సులే వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు పూలబాటలని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిది రాక్షస పాలన అని ప్రచారం చేస్తున్న టీడీపీ గత పాలనలో చేసిన అకృత్యాలు, అన్యాయాలను ప్రజలు ఇంకా మరవలేదన్నారు. ప్రజలంతా ఎన్నికలు దగ్గర పడుతున్న ప్రస్తుత తరుణంలో ఏకమై టీడీపీ చేసే అరాచకాలకు ఎదురొడ్డి వారి కుట్రలు, కుతంత్రాల మాయలో పడకుండా ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పక్షాన నిలవాలని కోరారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కొల్లూరు, అమృతలూరు మండలాల కన్వీనర్లు సూర్యదేవర రామకృష్ణ, యలవర్తి సురేష్, జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, కొల్లూరు, వేమూరు ఎంపీపీలు కమ్మెల నాంచారమ్మ, యల్లమాటి మోహన్, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ అయిల సుబ్బారావు, కొల్లూరు మండల పరిశీలకుడు గాజుల మోహన్, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, బావిరెడ్డి వెంకట్రామయ్య, గరిక నీలిమ, అమిరిశెట్టి శ్రీధర్, సర్పంచ్‌లు సనక వెంకట్రావు, గుంటూరు నీలాంబరం, భూపతి కిశోర్, గొల్లపూడి వెంకటసుబ్బారావు, సూరపనేని వెంకటేశ్వరరావు, గాజుల్లంక సొసైటీ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్ తూము నాగేశ్వరరావు, వెలివల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు నర్ర బుల్లిబాబు, కూచిపూడి మోషే, బిట్రగుంట సత్యనారాయణ, చిలకా ప్రకాశం, ఆళ్లమూడి మధు, రత్నకుమారి, కనపర్తి మోహన్‌రావు, మాతంగి రత్నకుమార్, కొల్లూరు శ్రీనివాసరావు, దున్న వెంకయ్య, గుడివాడ సీతయ్య, నూతలపాటి వెంకటేశ్వరరావు, దూళిపాళ్ల రాంబాబు, కోగంటి కోటేశ్వరరావు, దున్న మాణిక్యరావు, మేకతోటి ఏలియ్య, పరిశ రంగారావు, గుర్రం వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



బాపట్ల: బాపట్ల ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని ఎమ్మెల్యే కోన రఘుపతి సతీమణి రమాదేవి పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని పటేల్‌నగర్ ప్రాంతంలో మంగళ వారం రాత్రి ప్రచార కార్యక్రమం చేపట్టారు. బాపట్ల ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దిన కోన కు ఓటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించారని సూచించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి సతీమణి రమాదేవి ప్రచారంలో ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందిన మహిళలు ఆమెకు ఘనస్వాగతం పలికారు.

వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు నర్రావుల వెంకట్రావు, నాయకులు శాయిల మురళీ, కొక్కిలిగడ్డ చెంచయ్య, బాలచంద్రరావు ఉన్నారు.

కర్లపాలెం: బాపట్ల అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన తండ్రి కోన రఘుపతి ఈనెల 19న నామినేషన్ దాఖలు చేస్తారని వైఎస్సార్ సీపీ శ్రేణులంతా తరలివచ్చి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే కోన రఘుపతి తనయుడు కోన నిఖిల్ కోరారు. కర్లపాలెం మండలంలోని గణపవరం గ్రామంలో మంగళవారం సాయంత్రం కోన నిఖిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల కరపత్రాలు అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి కోన రఘుపతిని మరలా ఎమ్మెల్యేగా, నందిగం సురేష్‌ను ఎంపీగా ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు. వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, సర్పంచ్ దేవరకొండ అంకమ్మ, ఎంపీటీసీలు నాగలక్ష్మి, ఎస్‌కె ఆసిఫ్ అలీ, నాయకులు అట్ల నాగేశ్వరరెడ్డి, పులుగు నాగరాజురెడ్డి, పులుగు స్వామిరెడ్డి, రవి, రమేష్, మనోహర్, షంషీర్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

భట్టిప్రోలు రథం గుడి హుండీ ఆదాయం రూ.1.44 లక్షలు



భట్టిప్రోలు: శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం (రథం గుడి) హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం రేపల్లె దేవదాయ ధర్మాదాయ శాఖ సబ్ డివిజన్ తనిఖీదారు ఎస్.కుమార్‌బాబు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి రూ. 1,44,419లు హుండీ ద్వారా నగదు ఆలయానికి సమకూరినట్లు దేవాలయ కార్య నిర్వాహణాధికారి దీవి వేంకటప్పలాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు డి రాజేంద్రప్రసాద్, ఫౌండర్ ట్రస్టీలు, సంఘీయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో బాలుడికి గాయాలు



చందోలు(కర్లపాలెం): చందోలు గ్రామంలో ఓబాలుడినో పిచ్చి కుక్క గాయపరిచిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చందోలు ఇస్లాంపేటకు చెందిన షేక్ రషీద్ ఆడుకుంటూ వీధిలోకి వెళ్లగా అటుగా వచ్చిన ఓ పిచ్చి కుక్క రషీద్‌ను కరిచి గాయపరిచింది. ఈ సంఘటనతో బయపడి బాలుడు కేకలు వేయటంతో స్థానికులు వచ్చి కుక్కను తరిమి బాలుడిని రక్షించారు. తీవ్రంగా గాయపడ్డ బాలుడిని స్థానిక ప్రాథమిక వైద్యశాలలో చికిత్స చేయించారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి పిచ్చి కుక్కల దాడి నుంచి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు



బాపట్లటౌన్ : అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే వాటిని నివారించగలమని అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని బాపట్ల పబ్లిక్ స్కూల్‌లోని విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలు ఆర్పే విధానంపై డెమో ద్వారా విద్యార్థులకు వివరించారు. అగ్నిమాపక సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటుతోనే దేశ భవిష్యత్తు



తెనాలిఅర్బన్: దేశ భవిష్యత్‌ను మార్చేది ఓటేనని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని గుప్తా డిగ్రీ కళాశాలలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటుపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఓటు హక్కు కల్పించిందని చెప్పారు. దానిని సక్రమంగా వినియోగించడం వలన మంచి పాలకులు అధికారం చెపడతారని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో అంతా తమ ఓటు హక్కును వినియోగించాలని సూచించారు. అనంతరం ఓటు వేస్తామనే ప్రతిజ్ఞను అందరూ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కమిషనర్ అనూష, ఏసీపీ సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

నిషేధిత సిగరెట్లు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

గుంటూరు ఈస్ట్: నిషేధిత సిగరెట్లు విక్రయిస్తున్న వ్యక్తిపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరిరావు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం హౌసింగ్ బోర్డు కాలనీలో మాల్యాద్రి నిషేధిత సిగరెట్లు విక్రయిస్తున్నాడు. ఈ సమయంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడిచేసి రూ. 1.68 లక్షల విలువు చేసే సిగరెట్లు స్వాధీనం చేసుకుని నల్లపాడు పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



ఎంపీడీవోకి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు



కొల్లూరులో ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు



రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

పెరవలిపాలెం(వేమూరు): వేమూరు మండలంలోని పెరవలి పాలెం గ్రామానికి చెందిన గ్రామ సచివాలయ వలంటీర్లు 18 మంది స్వచ్ఛందంగా రాజీనామా పత్రాలు అందజేశారని ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 122 మంది వలంటీర్లు రాజీనామా చేశారన్నారు. సోమవారం జంపని గ్రామానికి చెందిన వలంటీర్లు ఏడుగురు రాజీ నామాపత్రాలు అందజేశారని ఆయన చెప్పారు.

వలంటీర్ల రాజీనామాల పరంపర

కొల్లూరు : వలంటీర్ల రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మంగళవారం మండలంలోని పోతార్లంక సచివాలయ పరిధిలోని 9 మంది వలంటీర్లతో పాటు చినపులివర్రు సచివాలయానికి చెందిన మరో వలంటీరు రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను కొల్లూరు ఎంపీడీఓ లక్ష్మీకుమారికి అందజేశారు.

వలంటీర్లు రాజీనామా

పెనుమర్రు(వేమూరు): గ్రామ సచివాలయ వలంటీర్లు రాజీనామా పత్రాలు అందజేశారని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరరావు తెలిపారు. వేమూరు మండలంలోని పెనుమర్రు గ్రామ సచివాలయానికి చెందిన నలుగురు వలంటీర్లు రాజీనామా చేశారన్నారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కార్యాలయానికి పంపుతామన్నారు.

కంకటపాలెంలో వలంటీర్ల రాజీనామాలు

బాపట్ల: మండలంలోని కంకటపాలెం గ్రామ సచివాలయం పరిధిలో పని చేసే వలంటీర్లు 22 మంది రాజీనామాలు చేశారు. తమ రాజీనామాలను పంచాయతీ సెక్రటరీకి అందించారు.వీటిని ఎంపీడీఓ కార్యాలయానికి పంపనున్నట్లు ఆయన తెలిపారు.

కర్లపాలెం: మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామ వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేని వలంటరీ బాధ్యతలు తమకు అవసరం లేదని అందుకే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు. ఎంపీడీవో ఎంవి నేతాజీకి తమ రాజీనామా లేఖలను అందజేశారు. అందరి రాజీనామాలను ఆమోదిస్తామని నేతాజీ వారికి తెలిపారు.

నేడు ఇంటూరులో ఎన్నికల ప్రచారం

ఇంటూరు(వేమూరు): అమర్తలూరు మండలంలోని ఇంటూరు గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుందని మండల జెఏసీ చైర్మన్ బొట్టు మోషే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్ర చారం ఉదయం 6 గంటలకు ప్రారంభించ డం జరుగుతుందని తెలిపారు. ప్రచారంలో నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు పాల్గొంటారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

తప్పిపోయిన యువకుడి అప్పగింత



సాయితేజను తన తల్లికి అప్పగించిన పోలీసులు

కర్లపాలెం: మతిస్థిమితం లేక ఇంటి నుంచి బయటకు వెళ్లి తప్పిపోయిన ఓయువకుడిని పోలీసులు గుర్తించి అతని తల్లికి అప్పగించిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. కర్లపాలెం ఎస్‌ఐ జనార్దన్ తెలిపిన వివరాల మేరకు కర్లపాలెంకు చెందిన పెరవలి సాయితేజ ఇంటి నుంచి బయటకు వెళ్లి మతి స్థిమితం లేక తప్పిపోయాడు. కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా అతను స్పందించకపోవడం, గ్రామంలో వెదకినా కనిపించకపోవటంతో అతని తల్లి నాగశిరోమణి కర్లపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న కర్లపాలెం ఎస్‌ఐ పి.జనార్ధన్ యువకుని సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిజాంపట్నం హార్బర్ వద్ద ఉన్నట్లు గుర్తించి హుటాహుటిన అక్కడకు చేరుకుని సాయితేజను తన తల్లి నాగశిరోమణికి అప్పగించారు. ఫిర్యాదు ఇచ్చిన వెంటనే స్పందించి సాయితేజను గుర్తించి తమకు అప్పగించటంతో యువకుని బంధువులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆటో ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి గాయాలు



ప్రమాదంలో గాయపడ్డ సుబ్బారావు

కొల్లూరు : ఆటో ఢీకొని ద్విచక్ర వాహనదారుడు గాయాల బారిన పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. వేమూరు మండలం చావలికి చెందిన నారగాని సుబ్బారావు తన ద్విచక్ర వాహనంపై కొల్లూరు వైపు నుంచి తన స్వగ్రామం వెళుతున్నాడు. తెనాలి నుంచి ఎదురుగా వస్తున్న ఆటో మరో వాహనాన్ని తప్పించే క్రమంలో నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న సుబ్బారావును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలబారిన పడ్డాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108 వాహనంకు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యసేవల నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వీరేశలింగం పంతులుకు నివాళి



తెనాలిరూరల్: కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకుని మండలంలోని కొలకలూరు గ్రామంలోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన ఔన్నత్యాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి కడియాల సుజాత మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో.. మంచి పుస్తం కొనుక్కో అని వీరేశలింగం పంతులు విద్య యొక్క ప్రాముఖ్యతను చాటారన్నారు. 130కు పైగా గ్రంథాలను రచించిన ఆయన బాల్య వివాహాలను తీవ్రంగా వ్యతిరేకించిన సంఘసంస్కర్త అని కొనియాడారు. తెలుగు రంగస్థల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం బలోపేతంలో యువత పాత్ర కీలకం



మాట్లాడుతున్న లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ జిల్లా కన్వీనర్ బాలాజీ శ్రీనివాస్

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రజాస్వామ్య బలోపేతంలో విద్యార్థులు, యువతే కీలక భూమిక పోషించాలని లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ జిల్లా కన్వీనర్ టి.బాలాజీ శ్రీనివాస్ పేర్కొన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో మంగళవారం లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలు, ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో 60 శాతం పైగా ఉన్న యువత, విద్యార్థులపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని తెలిపారు. రాబోవు పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో యువత విజ్ఞతతో వ్యవహరించి, ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. లెట్స్ ఓట్ సంస్థ జాతీయ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిందని తెలిపారు. రాజకీయాల కతీతంగా నూరు శాతం ఓటుహక్కు వినియోగించుకునేందుకు ప్రజల్ని చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం మాట్లాడుతూ విద్యార్థుల్ని దేశభక్తి, ప్రజాస్వామ్యం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దేందుకు చైతన్య కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ఓటుహక్కు ప్రమాణ పత్రం చదివించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లెట్స్ ఓట్ సభ్యులు వేమూరి సోమయాజులు, మేడూరి రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్, ఓఎస్డీ పి. సీతారామయ్య, ఎస్. హేమకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం



నవమి వేడుకలకు ముస్తాబైన రైలుపేట పట్టాభి రామస్వామి ఆలయం



వీరారాఘవ పేటలో ఉత్సవాలకు ముస్తాబైన కోదండ రామాలయం

రేపల్లె రూరల్: రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధమైంది. శ్రీరామ నవమిని పురస్కరించుకుని రేపల్లె నియోజకవర్గంలో వేడుకలను నిర్వహించేందుకు ఆలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే రామాలయాలను విద్యుత్‌దీపాలతో చూపరులకు మిరుమిట్లు గొలిపేలా దేదీప్యమానంగా అలంకరించారు. రైలుపేటలోని పట్టాభిరామస్వామి, కోదండ రామస్వామి ఆలయాలు, నేతాజీనగర్‌లోని సీతారామాంజనేయస్వామి, పెదపోస్టాఫీసు ఎదురు వీధిలోని రామాలయం తదితర ఆలయాలను వైభవంగా తీర్చిదిద్దారు. ఆయా వీధులలో భూదేవి అంత మండపాలు, ఆకాశాన్ని తాకేలా తాటాకులతో చలువ పందిళ్లను ఏర్పాటు చేసి కనీవినీ ఎరుగని రీతిలో వేడుకలను నిర్వహించేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. పాతస్టేట్ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిరి, ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలువ పందిరి, పెదకూరగాయల మార్కెట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన చలువ పందిర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

రాములోరి కల్యాణానికి ముమ్మర ఏర్పాట్లు

చెరుకుపల్లి: చెరుకుపల్లి వీరరాఘవపేటలో శ్రీ సీతారామ వసంత నవరాత్ర కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. 17న బుధవారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం, 18న శ్రీరామ సహిత సత్యన్నారాయణ స్వామివారి వ్రతం అనంతరం 11 గంటలకు అన్న సంతర్పణం, రాత్రి 9గంటలకు శ్రీ సీతారాములు పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. గుళ్ళపల్లి గ్రామంలోని శ్రీకోదండ రామాలయం వద్ద 17వ వార్షిక శ్రీ సీతారామ వసంత నవరాత్ర కళ్యాణ మహోత్సవం, 19న శుక్రవారం అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మండలంలోని అన్ని రామాలయాల్లో శ్రీసీతారామ కల్యాణ మహోత్సవాలను నిర్వహించేందుకు ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరిస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పొన్నూరు: అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా భారీ అగ్ని ప్రమాదాలను సైతం నివారించవచ్చని పొన్నూరు అగ్నిమాపక కేంద్రాధికారి కె.ప్రసాదరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అగ్నిమాపక సిబ్బంది విన్యాసాల ద్వారా ప్రదర్శించారు. నివారణకు సూచనల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రసాదరావు మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రమాదాలు సంభవించినపుడు భయపడకుండా ఆ ప్రమాదం నుంచి వెంటనే బయటపడే మార్గాలను ఎంచుకుని ప్రాణాలను దక్కించుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినపుడు అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. సిబ్బంది పాల్గొన్నారు.